# GOVERNMENT DEGREE COLLEGE, KUPPAM.



Dr J Lakshmi Narayana , Principal

## NEWS LETTER, August-2024

| S. No. | Date | Title of the Activity |
|---|---|---|
| 1 | 01.08.2024 | Celebrations of Bala Gangadhar Jayanthi |
| 2 | 06.08.2024 | CELEBRATIONS OF COMMERCE DAY |
| 3 | 07.08.2024 | National Handloom Day |
| 4 | 12.08.2024 | National Library Day |
| 5 | 12.08.2024 | Har Ghar Tiranga |
| 6 | 15.08.2024 | Independence Day Celebration |
| 7 | 17.08.2024 | SVU Meeting on APAAR ID |
| 8 | 20.08.2024 | TOT for English Lecturer |
| 9 | 26.08.2024 | August National space Day |
| 10 | 29.08.2024 | TELUGU BASHA DINOTSAVAM |
| 11 | 30.08.2024 | National sports Day |

**Celebrations of Balagangadhar Jayanthi 01-08-2024**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ...

# హృదయా నందకరం తిలక్ కవిత్వం

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,అగస్టు 01:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు ఆధునిక తెలుగు కవి దేవరకొండ బాల గంగాధర్ తిలక్ జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జింకా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భావ కవిగా సమాజంలో అట్టడుగున ఉన్న పేదలు పతితులు, మురికి కాల్వ ప్రక్కన ఉన్న ప్రజానీకాన్ని, పేదవాడి మొదలుకొని ఆగర్భ శ్రీమంతుడి వరకు మనిషి పడే కష్టాలను నష్టాలను తన కళ్ళకు కట్టినట్టుగా కవిత్వం రూపంలో భావ కవిగా కవిత్వాన్ని రచించి, అభ్యు దయ మార్గంలో నడిపించడానికి తన వంతు కృషి చేసిన కవి మానవతావాది దేవరకొండ బాలగంగాధర్ తిలక్ అని ప్రిన్సిపాల్ తిలక్ ను కొనియాడారు. అలాగే తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఏ చంద్రబాబు మాట్లాడుతూ సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా సున్నిత మనస్కుడైన



తిలక్ రచించిన సాహిత్యం ఈనాటి మానవ లోకంలో అంతరించిపోతున్న మానవతా విలువలను కాపాడుకోవడానికి దేవరకొండ బాలగంగాధర్ తిలక్ రచించిన ప్రతి కవిత చదివిన వారు మానవత్వాన్ని అంటిపెట్టుకొని ఉంటారని, తిలక్ ఆలోచనలను కవితలను విద్యార్థి లోకానికి బోధించినట్లయితే అందరూ ఆనందమయ జీవితాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా గొర్రెల నాగరాజు, డి. ఈశ్వరాచారి విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని దేవరకొండ బాలగంగాధర్ తిలక్ కు నివాళులర్పించడం జరిగింది.

## CELEBRATIONS OF COMMERCE DAY. August 6th

ఆగస్టు 06 2024 పబ్లిక్ టుడే

# ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం








**కుప్పం పబ్లిక్ టుడే :** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా: జె లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్యం అనేది ఆర్థికవృద్ధికి, సామాజిక అభివృద్ధి కి మరియు ప్రపంచ దేశాల మధ్య అభివృద్ధి కి తోడ్పడుతుందని అన్నారు.

సూచించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. నారాయణ మూర్తి మాట్లాడుతూ కామర్స్ చదివిన విద్యార్థులకు భవిష్యత్ లో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ. క్యూ. ఎ. సి కో ఆర్డినేటర్ ఎల్.బి ప్రదీప్ కుమార్, కామర్స్ అధ్యాపకులు ఎం. కే శ్రీనివాసులు, డా:చిరంజీవి, బి. పి. సుబ్రమణ్యం, వి.

## National Handloom Day August 7th

# కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...
# జాతీయ చేనేత దినోత్సవం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 07:** కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండ లంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధ వారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా: జింకా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ నూలు పోగుతో నాగరికతను, నడకలను నేర్పిన వృత్తి చేనేత వృత్తి అని, మనందరమూ వారములో రెండు రోజులు చేనేత దుస్తులు ధరించి వారికి చేయూత ఇవ్వాలని కోరారు. ప్రజలకు వస్త్రాన్ని ప్రసాదించే చేనేత వృత్తి కళాకారులకు మనతో పాటు ప్రభుత్వాలు కూడా మంచి తోడ్పాటు అందివ్వాలని, చేనేత వృత్తి కళాకారులను ఆదుకోవాలని వైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి తెలియచేసారు. ఎంతో అందమైన చేనేత వస్త్రాలు అందానికి, ఆరోగ్యానికి హుందాతనాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా: చిరంజీవి, ప్రదీప్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





**National Library Day -12th August**

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం




కుప్పం ఆగస్ట్ 12 మనం న్యూస్ కుప్పం ప్రభుత్వ డిగ్రీకళాశాల లో జాతీయ గ్రంథాలయ దినోత్సవం: గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి విశేషం గా కృషి చేసిన ఎస్. ఆర్ రంగనాథన్ పుట్టిన రోజు సందర్భంగా కళాశాలలో గ్రంథాలయ దినోత్సవం ను ఘనం గా జరిపారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా: జింకా లక్ష్మినారాయణ మాట్లాడుతూ గ్రంథాలయ ఆవశ్యకతను, పుస్తక పఠన ఆవశ్యకత ను గూర్చి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. నారాయణ మూర్తి మాట్లాడుతూ గొప్ప గొప్ప విజయాలు సాధించాలంటే ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని, పుస్తకం లోని మంచి విషయాలను మన మస్తకం లోకి ఎక్కించుకొని విషయ పరిజ్ఞానం పెంచుకొని గొప్ప వ్యక్తి గా ఎదగాలని సూచించారు. ఐ.క్యూ. ఏ. సి కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పుస్తక పఠనం ను దిన చర్య గా అలవాటు చేసుకోవాలని చెప్పారు. తెలుగు అధ్యాపకులు శ్రీ చంద్రబాబు మాట్లాడుతూ పుస్తకాలు చదివి అత్యంత గొప్ప స్థాయి లో నిలిచిన మహాను భావుల ను ఆదర్శం గా తీసుకోవాలని చెప్పారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విజ్ఞాన ఖని ఉంటుంది అని దానిని అందరూ దాచుకోవాలని సూచించారు..గ్రంథాలయ విభాగమునకు చెందిన అధ్యాపకులు బాలకృష్ణ మాట్లాడుతూ వ్యక్తిని పరిపూర్ణ వ్యక్తి గా తీర్చి దిద్దేది పుస్తకాలు అని, విజ్ఞాన సోపానాలు అని తెలిపారు..ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
www.suryavastavam.in
13 Aug 2024 - Page 7

టి. సి -1, డి. పీ. ఓ -4, పంచాయత్ సెక్రటరీ -1 వెరసి మొత్తం రెవెన్యూ అధికారి ఆదేశించారు.

# కుప్పం ప్రభుత్వ డిగ్రీకళాశాల లో ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

కుప్పం ఆగస్టు 12 సూర్య వాస్తవం

గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి విశేషం గా కృషి చేసిన ఎస్. ఆర్ రంగనాథన్ పుట్టిన రోజు సందర్భంగా కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా



నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింకా లక్ష్మినారాయణ మాట్లాడుతూ గ్రంథాలయ, పుస్తక పఠన ఆవశ్యకతను గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. నారాయణ మూర్తి మాట్లాడుతూ గొప్ప గొప్ప విజయాలు సాధించాలంటే ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని, పుస్తకం లోని మంచి విషయాలను మన మస్తకం లోకి ఎక్కించుకొని విషయ పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఐ.క్యూ. ఏ. సి కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పుస్తక పఠనాన్ని దినచర్య గా అలవాటు చేసుకోవాలని తెలిపారు. తెలుగు అధ్యాపకులు చంద్రబాబు మాట్లాడుతూ పుస్తకాలు చదివి అత్యంత గొప్ప స్థాయి లో నిలిచిన మహాను భావుల ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విజ్ఞాన భాండాగారం ఉంటుందని దానిని అందరూ దాచుకోవాలని సూచించారు.గ్రంథాలయ విభాగానికి చెందిన అధ్యాపకులు బాలకృష్ణ మాట్లాడుతూ వ్యక్తిని పరిపూర్ణంగా తీర్చి పుస్తకాలని,అవి విజ్ఞాన సోపానాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**Har Ghar Tiranga -12th August**



## Independence Day Celebrations: 15-08-2024



## MEETING AT S.V UNIVERSITY ON



## STAFF CORNER:


**MR PRADEEP LECTURER IN CHEMISTRY ATTENDED THE MEETING AT S.V UNIVERSITY ON APAAR ID**

**TOT FOR ENGLISH FACULTY:**

**The english faculty of GDC Kupp attended**

**a one day TOT programme**

**at GDC(W) NPS Chittoor.**



August National space Day

August 29 th TELUGU BASHA DINOTSAVAM

# వైభవంగా తెలుగు భాషా దినోత్సవం





**కుప్పం-సూర్య వాస్తవం:** ఆధునిక కవి తెలుగు సరళ భాషా వ్యాప్తికి కృషిచేసిన తెలుగు భాషావేత్త చిచ్చరపిడుగు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జింకా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాచీన భాషకు ఆధునిక భాషకు తేడాలను వివరించారు. నేటి విద్యార్థి లోకం విద్యను సరళ భాషలో అభ్యసించడానికి కృషి చేసిన గిడుగు వారిని కీర్తిస్తూ స్మరించుకోవాలని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ వి. నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగు భాష గొప్పతనాన్ని భారతదేశంలో తెలుగుకు గల స్థానాన్ని గుర్తు చేస్తూ తెలుగు భాషా వ్యాప్తికి విద్యార్థులు చేయవలసిన తమ వంతు బాధ్యతను గుర్తు చేశారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఏ చంద్రబాబు మాట్లాడుతూ నాటి గ్రాంథిక వాదుల మధ్య చిక్కుకున్న గిడుగు రామమూర్తి భయపడకుండా బ్రిటిష్ కాలంలో తెలుగు వ్యాప్తికి విశేష కృషి చేసి మన్ననలను పొందిన ఉద్దండ పండితుడన్నారు. డిగ్రీ కళాశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మాతృభాష ద్వారా ప్రపంచ భాషలను అధ్యయనం చేయడానికి దేశ విదేశాలలో ఉద్యోగాలు పొందడానికి మాతృభాషే మూలమని గుర్తు చేశారు. నేటి విద్యార్థులు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నిటిలోనూ మన తెలుగు వారే అత్యధిక ఉద్యోగాల్లో ఉండడానికి కారణం తమ మాతృభాషలో నైపుణ్యాలు సాధించడమేనన్నారు. అత్యధిక భాగం తెలుగువారే పోటీ పరీక్షలలో విజయం సాధించడం జరిగుతోందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పద్యపఠన పోటీలు, వ్యాసరచన పోటీలు, సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు డాక్టర్ జీ. నాగరాజు, డి ఈశ్వరాచారి, డాక్టర్ సి. రాజ్యలక్ష్మి, డాక్టర్ గురు ప్రసాద్ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైభవంగా తెలుగు భాషా దినోత్సవం



**పల్నాటి సాక్షి: కుప్పం** : ఆధునిక కవి తెలుగు సరళ భాషా వ్యాప్తికి కృషిచేసిన తెలుగు భాషావేత్త చిచ్చరపిడుగు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు తెలుగు భాషా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జింకా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాచీన భాషకు ఆధునిక భాషకు తేడాలను వివరిస్తూ, నేటి విద్యార్థి లోకం విద్యను సరళ భాషలో అభ్యసించడానికి కృషి చేసిన గిడుగు వారిని కీర్తిస్తూ స్మరించుకోవడం జరిగింది. అలాగే వైస్ ప్రిన్సిపల్ శ్రీ వి నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగు భాష గొప్పతనాన్ని భారతదేశంలో తెలుగుకు గల స్థానాన్ని గుర్తు చేస్తూ తెలుగు భాషా వ్యాప్తికి విద్యార్థులు చేయవలసిన తమ వంతు బాధ్యతను గుర్తు చేశారు. అలాగే తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఏ చంద్రబాబు మాట్లాడుతూ నాటి గ్రాంథిక వాదుల మధ్య చిక్కుకున్న గిడుగు వారు భయపడకుండా బ్రిటిష్ కాలంలో తెలుగు వ్యాప్తికి విశేష కృషి చేసి మన్ననలను పొందిన ఉద్దండ పండితుడు గిడుగు వారిని గుర్తు చేశారు. కళాశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మాతృభాష ద్వారా ప్రపంచ భాషలను అధ్యయనం చేయడానికి దేశ విదేశాలలో ఉద్యోగాలు పొందడానికి మాతృభాష మూలమని గుర్తు చేశారు. నేటి విద్యార్థులు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నిటిలోనూ మన తెలుగు వారే అత్యధిక ఉద్యోగాల్లో ఉండడానికి కారణం తమ మాతృభాషలో నైపుణ్యాలు సాధించడమే ధ్యేయంగా పోటీ పరీక్షల్లో విజయం సాధించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పద్యపఠన పోటీలు, వ్యాసరచన పోటీలు, సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు డా గొల్లెల నాగరాజు, డి ఈశ్వరాచారి, డా సి రాజ్యలక్ష్మి, డా గురు ప్రసాద్ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

National sports Day 30 th August





